మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 18 మార్చి 2024 పేజీలు 8

# అక్రమ వెంచర్లపై....!
## పూర్తిస్థాయిలో చర్యలు
# ఉన్నట్లా... లేనట్లా....?



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని కురుమిద్ద రోడ్డులో గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ వెనుక సర్వే నెంబర్ 746/ఈ/1, అదేవిధంగా ఈద్గ వెనకాల ఉన్న 736/2బి, 736/4, అఖిల బేగం జి పి కి ఇచ్చిన 54/యు లో ఏర్పాటు చేసిన వెంచర్ల పై పూర్తిస్థాయిలో మున్సిపల్ అధికారుల చర్యలు ఉన్నట్లా.. లేనట్లా సార్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ వెంచర్లపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం మతలబ్ ఏంటని పట్టణంలో బహిరంగం గానే చర్చించుకుంటున్నారు, 746/ఈ/1 సర్వే నెంబర్ గల వెంచర్ లో తూతూ మంత్రంగా ప్లాట్ల రాళ్ళ ను తొలగించి హా అనిపించుకున్నారు, కల్వకుర్తి పట్టణంలో వేల ఎకరాలలో వెంచర్లు ఏర్పాటు చేస్తున్న మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు ఉన్నాయి, అక్రమ వెంచర్లకు అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారా, అనే దానిపై కల్వకుర్తి పట్టణంలో ఉత్కంఠ గా నెలకొంది, అధికారులు అక్రమాల వెనక అండగా ఉన్నారనే ఆరోపణలు చెప్పకనే చెప్పవచ్చు. మునిసిపల్ అధికారుల దృష్టికి వచ్చిన అక్రమ వెంచర్లపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటారా.. లేదా.. అనే దానిపై వేచి చూడాలి....

## జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసినందున జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే అమలులోకి వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఏప్రిల్ 18 న వస్తుందని, ఏప్రిల్ 18 నుండి 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 26వ తేదీన నామినేషన్ల స్క్రూటీని , ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని అన్నారు. మే 13న పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. జిల్లాలో నాగర్ కర్నూల్ (యస్సి ) పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, గద్వాలలో 303, అలంపూర్ లో 290 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో మొత్తం 4,94,945 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, ఇందులో 2,43,353 మంది పురుషులు, 2,51,573 మంది మహిళలు, 19 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారని తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో 1,25,356 మంది పురుషులు, 1,30,499 మంది మహిళలతో పాటు 11 మంది ట్రాన్స్ జెండర్లు కాగా, అలంపూర్ లో 1,17,997 మంది పురుషులు, 1,21,074 మంత్రి మహిళలు, 8 మంది ట్రాన్స్ జెండర్లు గలరని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూ.చ. తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని, దీనికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి బి.యం.సంతోష్ కోరారు.

## సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు

### - జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారులి ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఇన్స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ గారు సూచించారు.

## రెచ్చిపోతున్న ఇటుక బట్టీల యాజమాన్యం
# మా బట్టీ... మా ఇష్టం

- ప్రశ్నిస్తే చంపేస్తాం అంటు దౌర్జన్యం, బెదిరింపులు
- ఎమ్మెల్యే , అధికారులు మా రక్షకులు అంటూ సాగుతున్న వ్యాపారం
- మట్టి లో కలిసిపోతున్న చిన్నారుల భవితవ్యం
- అధికారుల అండతో ఇష్టరాజ్యాంగ ఇటుక బట్టీల నిర్వహణ
- 90 శాతం చెట్లు ఇటుక బట్టీలకు ఉపయోగిస్తున్నారు
- జిల్లా కేంద్రం చుట్టూ రహదారులపక్కన ఇటుకబట్టీల పొగతో ప్రజల ప్రాణాలకే ప్రమాదం





**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. వీటి ఏర్పాటులో ఏమాత్రం నిబంధనలు పాటించడం లేదు. అనుమతి లేకుండా ప్రధాన రహదారులకు ఆనుకొని బట్టీలు ఏర్పాటు చేసినా అధికారులకు మాత్రం కనిపించవు. ప్రస్తుతం ఇటుక బట్టీల ఏర్పాటుకు కనీసం రెండు నుంచి ఐదెకరాల వరకు భూమి అవసరం. ఆయా పంచాయతీలు, రెవెన్యూ, మైనింగ్ శాఖల అనుమతులు తప్పనిసరి. కాలుష్య నియంత్రణ మండలి అధికారి నుంచి అంగీకారపత్రం తీసుకోవాలి. ఎంత మంది కూలీ లతో పనులు చేయిస్తున్నారు? వారికి ఇచ్చే కూలీ ఎంత వంటి వివరాలు సమర్పించి కార్మిక శాఖ విభాగం నుంచి నిరభ్యంతరపత్రం తీసుకోవాలి. వ్యవసాయ భూముల్లో బట్టీ పెడితే ముందుగా నాలా పన్ను చెల్లించి, దాన్ని వ్యవసాయేతర భూమిగా మార్పు చేసుకోవాలి. అటవీ ప్రాంతానికి చెందిన భూముల్లో అసలు ఏర్పాటు చేయరాదు. అటవీ సమీప పొలాల్లోనూ బట్టీలు పెడుతున్నారు. ఇటుకల తయారీకి మట్టి తరలింపు ఎక్కడి నుంచి తరలించేది ముందుగానే అనుమతి తీసుకోవాలి. కానీ జిల్లాలో వ్యాపారులు ఇలాంటి వేవి పట్టించుకోవడం లేదు. నాయకుల అండ దండలతో ఇష్టానుసారంగా ఏర్పాటు చేస్తున్నారు. వాల్టా చట్టని ఉల్లంఘించి ప్రభుత్వ స్థలం, ఆటవీ ప్రాంతం లోని చెరువుల నుంచి మట్టిని తరలిస్తున్నారు. ఇటుక బట్టీలకు ప్రత్యేకంగా విద్యుత్తు కనెక్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. బోరు, మోటారు, రాత్రి వేళ దీపాల ఏర్పాటుకోసం అవసరమైన విద్యుత్తు వినియోగానికి ముందు దరఖాస్తు చేసుకొని మీటర్లు అమర్చుకోవాలి. మూడు నెలలకు రూ.11 వేలు చెల్లించాలి. ఇవేవి పట్టించుకోకుండా సమీపంలోని పొలాల బోరుబావులను లీజుకు తీసుకొని నీటిని వాడుకుంటున్నారు. దీనికి ప్రస్తుతం రైతులకు ఉచితంగా ఇస్తున్న కరెంటును కూడా దుర్వినియోగం చేస్తున్నారు. అంతేకాకుండ అక్రమ ఇటుక బట్టిలకు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులతోపాటు అధికారులు అండతో కొనసాగుతున్నాయి. ఈ విషయం జిల్లా స్థాయి అధికారులకు తెలిసిన కూడా తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు ఎది ఏమైనా రోడ్డు పక్కన ఉన్న ఇటుక బట్టిల వలన చాలా మంది ఆ పొగతో కండ్ల లో మట్టి దుమ్ము పడి కండ్లు పోతున్నాయి. ప్రమాదాలు పెద్ద మొత్తంలో జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలకు మెరకే ఇటుక తయారీకి అనుమతించాలని ప్రజలు కోరుతున్నారు. **వాల్టా చట్టం.. ఉల్టా పట్టించుకోని మైనింగ్ అధికారులు :** ఇటుక బట్టి నిర్వహణకు పెద్దమొత్తంలో ఎర్రమట్టి ఒండ్రుమట్టి చెరువులు, గుట్టలు కూడా సరిపోవడం లేదు మైనింగ్ శాఖ వందల ట్రిపులామట్టి టిప్పర్లతో అనుమతి లేనిదే ఇష్ట రాజ్యాంగ రాత్రి వేళల్లో తరలిస్తున్నారు. ఈ విషయం సదరు మైనింగు శాఖ కు తెలిసిన తమకు ఏమి పట్టనట్లు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. నిర్మాణ రంగం జోరుగా ఉండటంతో ఇటుక వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాల్లో సుమారు 200కి పైగా బట్టీలు ఉండగా, వాటిలో కేవలం 50బట్టీలకు మాత్రమే అనుమతులు ఉన్నాయి. అక్రమంగా ఏర్పాటు చేసిన వాటిపై చర్యలు తీసుకుంటున్నారా.? అంటే అదీ లేదు. ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకువచ్చి రాత్రీపగలు చాకిరీ చేయిస్తూ ఇటుకలు ఉత్పత్తి చేస్తున్నారు.. మైనర్ పిల్లతో కూడా పనులు చేయిస్తున్నారు. పల్స్ పోలియా కార్యక్రమం సందర్భంగా అధికారులు ఇటుక బట్టీల వద్దకు వెళ్లి పోలియో చుక్కలు వేశారు. మిగతా సందర్భాల్లో తనఖిలుచేసి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో వారికే తెలియాలి. ప్రధాన రహదారి పక్కనే ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. నారాయణపేట చుట్టూ గ్రామలకి వేళ్ళు ప్రధాన, రహధారుల పక్కన ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడంతో వాటి నుంచి వచ్చే పొగ, దుమ్ముతో వాహనదారులుకు ఎదురుగా వచ్చే వాహానులు కనిపించక పోవడం తో ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఈ విషయాన్ని అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకొనే నాథుడే లేడు. బట్టిల యాజమాన్య ని ప్రశ్నించిన వారి పై దౌర్జన్యాలు, దాడులు చేస్తున్నారు. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ లే మాకు రక్షణ వారికి విలేకర్ లకు, అధికారులకు అందరికి మామూలు పంపిస్తాము. ఎవడు మమల్ని ఏమి చేయలేరు. ఎవరికైనా చెప్పుకోండి బట్టి ల జోలికి వచ్చి ఎవడైనా ప్రశ్నించిన, చర్యలు తీసుకోవాలని చూసిన వారి ప్రాణాలైనా తీస్తాం, మమల్ని అడ్డుకొనే వారు లేరు అనే దొరన, అధికారులు కూడ వారికి అండ, దండ అన్నట్టు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం గా నడుస్తున్న అదే దారుల పొడవునా వస్తున్నా, వెళుతున్న వారి కళ్ళకు గంతలు కట్టినట్లు బట్టీల వైపు కన్నెత్తి కూడా చూడరు, అని ప్రయాణికులు బాధను వ్యక్తం చేస్తున్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానోత్సవం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో ఆదివారం ఫైటర్స్ షోటోఖాన్ కరాటే - డూ అసోసియేషన్ వనపర్తి వారి ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు పోటీలు నిర్వహించి బెల్టులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ విభాగాలలో అత్యంత ప్రతిభ, సామర్థ్యాలు కనబరిచి విభాగాల వారీగా కలర్, బ్రౌన్, బ్లాక్ బెల్ట్ లు సాధించారని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు ఆరాధ్య,జయ వర్ధన్,ప్రణవ్,అవినాష్,లక్ష్మీ చైత్ర, కౌశిక్, హర్షిత, మాధవ్ సాయి కలర్ బెల్ట్ లు సాధించారన్నారు. ప్రణీత్ , సాత్విక్, మనోగ్న, తేజ బ్రౌన్ బెల్ట్ లు సాధించారని తెలిపారు. శ్రీజ, రచిత, ప్రణయ్ బ్లాక్ బెల్ట్ లు సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు కూడా అందజేయడం జరిగిందని ఫైటర్స్ షోటోఖాన్ కరాటే– డూ అసోసియేషన్ వనపర్తి వ్యవస్థాపకులు, ప్రధాన పరీక్షకుడు,మాష్టర్ వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే విద్యార్థులు, కరాటే శిక్షకులు కిరణ్ చారి, రాజ్ కుమార్, శ్రీనిధి, వేదాంత్ కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జేరిపోతుల మైసమ్మ మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని రాయి గడ్డ కాలనీ టీం ఆధ్వర్యంలో మేఘారెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే జేరిపోతుల అమ్మవారికి నాటు కోళ్ల తో మొక్కు తీర్చుకుంటామని కోరుకున్నారు. మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకులు బోయ మురళి, సహకారంతో జేరిపోతుల మైసమ్మ దగ్గర ఆదివారం అమ్మవారికి మొక్కు చెల్లించారు. రాయి గడ్డ, వనపర్తి పట్టణ ప్రజలు సుఖశాంతాలతో ఉండాలని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు. మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, ఆవుల శీను, వంశ మౌని మోహన్, మోహన్, రాజ్ కిరణ్, ఆర్ టి కిరణ్ , ఏటీఎం మహేందర్, భాస్కర్, తిరుపతి, జెటి నరేష్, శ్రీనివాసులు, బీచుపల్లి, సతీష్ ,శివరాం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్ :** పట్టణ కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో రిలయన్స్ మార్ట్ పక్కన కీర్తిశేషులు డాక్టర్ మాధవ రెడ్డి స్మారకార్థం వేసవి కాలం నిమిత్తం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాధవ రెడ్డి ఉస్మానియా ఆసుపత్రిలో న్యూరో సర్జన్ గా వనపర్తి నియోజకవర్గ ప్రజలకే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మందికి ఉచితవైద్య సేవలు చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, పట్టణ మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్ , జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు , జిల్లా నాయకులు చీర్ల జనార్దన్ ,రాగి వేణు, మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్ , వెంకటనారాయణ , అబ్దుల్లా, ఎల్లయ్య ,హరి , నారాయణ రెడ్డి, మెంటపల్లి రాములు, వేనయ్య చారి ,సేవాదళ్ అధ్యక్షులు గొర్ల జానకి రాములు, జానంపేట నాగరాజు, సత్యనారాయణ, రాంబాబు, నందిమల్ల సందీప్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు ఇఫ్తార్ విందును చిన్నారెడ్డి కుమారుడు డాక్టర్ ఆదిత్య రెడ్డి ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్ అడ్వకేట్ డి కిరణ్ కుమార్ రాజేంద్రప్రసాద్ యాదవ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పుల్లా యాదవ్ దేవరాజ్ యాదవ్ లక్ష్మణ్ బాలు ముస్లిం సోదరులు ఉన్నారు.

## మరికల్ లో కబ్జాకు గురవుతున్న అంతర్గత రహదారులు . రహదారుల్లో వెలుస్తున్న దుకాణాలు. పట్టించుకోని జిల్లా అధికారులు. నారాయణపేట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో అంతర్గత రహదారులు కబ్జా గురవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని నారాయణపేట సిపిఐ కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ ఆరోపించారు. ఆదివారం మరికల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతర్గత రహదారులు కబ్జాల గురవుతున్న మండల అభివృద్ధి అధికారి గాని మండల తాసిల్దార్ గాని పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పనికి ఆహార పథకం కింద పనిచేసిన అంతర్గత రహదారి అక్రమాలకు గురవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఇట్టి అంతర్గత రహదారిపై దుకాణాలు నిర్మించుకుంటున్న గ్రామపంచాయతీ అధికారులు కూడా ఏమాత్రం చొరవ చూపడం లేదని గ్రామపంచాయతీ తీరును ఇక్కడి ప్రజలు విమర్శిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇట్టి రహదారిపై దుకాణాల నిర్మాణానికి అనుమతులు ఎవరిచ్చారని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఇట్టి అంతర్గత రహదారిపై ఇబ్రహీంపట్నం గ్రామం నుండి మౌలాలి మసీదు పక్కనుండి రహదారి ద్వారా కటిల్ మిషన్ ముందు నుండి కిష్టం పల్లి వెళ్లే రహదారి వరకు వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఈ రహదారి కబ్జాకు గురైందన్నారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ స్పందించి ఇట్టి అంతర్గత రహదారిని పరిశీలించి ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని ప్రజలకు నడిచేందుకు వెళ్లేందుకు తగు చర్యలు తీసుకోగలరని ఆయన కోరారు లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో మరికల్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మరికల్ పట్టణ ప్రజలతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## సేవకు నిలువెత్తు నిదర్శనం... లయన్స్ క్లబ్





**మక్తల్,మేజర్ న్యూస్:** మఖ్తల్ పట్టణంలోని వట్టం రవి కన్వెన్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ రీజియన్ 1 సమావేశం రీజియన్ చైర్ పర్సన్ రమేష్ రావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా అధ్యక్షులు అంబాదాస్ రావు, ప్రోగ్రాం చైర్మన్ బి.కొండయ్య, డిస్ట్రిక్ట్ గవర్నర్ హరి నారాయణ భట్టడ్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లు కోటేశ్వరరావు, మహేంద్ర కుమార్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రీజియన్ 1 పరిధిలోని 17 లయన్స్ క్లబ్ లు బ్యానర్ ప్రెజెంటేషన్ చేపట్టారు. సుకన్య శేఖర్ జాతీయ పతాక వందనం చేపట్టగా... ఆడెం శీను దేశ ఘనత చదివి వినిపించారు. రీజియన్ చైర్ పర్సన్ గురించి సాయి జ్యోతి వెంకటయ్య చదివి వినిపించారు. అనంతరం పెద్దల ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి, లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆ తర్వాత చిన్నారి ప్రతీక భరతనాట్యం ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు, హైజీన్ కిట్స్ పంపిణీ చేశారు. అన్ని క్లబ్ లో నుంచి మహిళా సభ్యులను రీజియన్ చైర్ పర్సన్ రమేష్ రావు శాలువాతో పాటు జ్ఞాపికలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్ పర్సన్ రమేష్ రావు మాట్లాడుతూ... మానవసేవయే మాధవ సేవ అని, రీజియన్ 1 పరిధిలోని 17 క్లబ్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. హంగర్ బ్లడ్ డొనేషన్ డయాబెటిక్ ఇతర కార్యక్రమాలు ఎన్నో చేశారని తెలిపారు. ఇతర లైన్స్ పెద్దలు, ప్రధాన వక్త రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ పరిధిలోని లయన్స్ సభ్యులు చేస్తున్న సేవ అత్యున్నతమైనదని కొనియాడారు. ప్రతి ఒక్కరూ త్యాగ గుణం అనవరచుకోవాలని, త్యాగం చేసినప్పుడే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. రీజన్ వన్ పరిధిలో అత్యుత్తమ సేవలందించిన క్లబ్ సభ్యులకు అవార్డులను అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్లు, వివిధ క్లబ్ ల అధ్యక్షులు, లయన్స్ క్లబ్ మక్తల్ బీమా అధ్యక్షుడు అంబాదాస్, సెక్రటరీ వాదిరాజ్, కోశాధికారి అంజన్ ప్రసాద్, అనుగొండ శ్రీనివాస్, చంద్రకాంత్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, నరేందర్, గవినోళ్ల జైపాల్ రెడ్డి, సూగురు జైపాల్ రెడ్డి, సత్య ఆంజనేయులు, నాగరాజ్, సత్యనారాయణ, రామచంద్రప్ప, సిద్దలింగప్ప, సాయి జ్యోతి వెంకటయ్య, పాపిరెడ్డి, శరణప్ప, వట్టం రతన్ కుమార్ గుప్తా, కిరణ్ , రాకేశ్ , పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో యువకుడు మృతి

**- మృతుడి కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటా**

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : కరెంట్ షాక్ తో ట్రాన్స్ఫార్మర్స్ బాగు చేసే యువకుడు మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లాలో చోటు చేసుకుంది. వనపర్తి పట్టణం 16 వార్డు కు చెందిన ఖలీల్ వనపర్తి పట్టణ శివారులోని విద్యుత్ ఉప కేంద్రాల్లో ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతులు చేసే విభాగంలో గత కొంతకాలంగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం సెలవు దినం కావడంతో లైన్‌మెన్ అనిల్ వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ఒక రైతు ట్రాన్స్ఫార్మర్ పనిచేయడం లేదని బాగు చేయాలని ఖలీల్ ను తీసుకువెళ్లాడు. ట్రాన్స్ఫార్మర్స్ బాగు చేయడానికి వెళ్లిన ఖలీల్ కరెంట్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జిల్లా ఆస్పత్రికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఖలీల్ కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున అందజేయాల్సిన సహాయ సహకరాలు పూర్తిస్థాయిలో అందించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. మృతుడి కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట వనపర్తి పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కవాతు

**- రూరల్ ఎస్సై కృష్ణ దేవ్**



**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కవాతు నిర్వహించడం జరుగుతుందని పేట రూరల్ ఎస్సై కృష్ణ దేవ్ తెలిపారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఈ రోజు సాయంత్రం నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన కోటకొండ, తిరుమలాపూర్ గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (%×ుధీా%) కవాతు నిర్వహించడం జరిగింది అని ఎస్సై గారు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ దేవ్ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని ఎస్సై గారు తెలిపారు. ప్రజలకు ఎన్నికల పట్ల ఆభద్రత భవం లేకుండా భరోసా కల్పిస్తామని ఎస్సై గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుద పోలీస్ బలగాలు, పోలీసులు, తది తరులు పాల్గొన్నారు.

## దళితుడికి భూమి కొనిచ్చిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం జానంపేట గ్రామానికి చెందిన దళిత యువకుడు నాగేశ్వరరావుకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి రూ. 70వేలు సొంత డబ్బుతో 5 గుంటల భూమిని కొని ఇప్పించారు. నాగేశ్వరరావు తండ్రి పేరు మీద ఎకరం భూమి ఉండగా అందులో ఐదుగుంటలు వేరే రైతు ఆక్రమించుకున్నారు. దాన్ని ఇప్పించాలని అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడంతో నిరంజన్ రెడ్డికి విన్నవించుకున్నారు. రైతు నుంచి ఐదు గంటల భూమి సొంత డబ్బు ఇచ్చి కొనుగోలు చేసి ఇచ్చారు. దళిత యువకుడు నాగేశ్వరరావు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నేళ్ళకు దళితవాడలో సీసీ రోడ్డు కళ నెరవేరింది



**ధన్వాడ రూరల్ మేజర్ న్యూస్:** ధన్వాడ మండలం మంది పల్లి గ్రామంలో దళితవాడలో ఇప్పుడు సీసీ రోడ్డు కళ నెరవేరిందని దళితవాడలో ఉన్నవాళ్లు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన రూ ఐదు లక్షలతో శనివారం కాంగ్రెస్ నాయకులు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకురాలు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రతి గ్రామానికి తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్డు మౌలిక వసతులు కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు సుధాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కాంతారెడ్డి, కృష్ణారెడ్డి, మాలే బాలయ్య, వెంకట్ రాములు, బోడి తిరుపతయ్య, బడుగు బాలయ్య, గొల్ల వెంకట్ రాములు ,జోగు వెంకటయ్య, బాలయ్య పాల్గొన్నారు.

## మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన మసిగంటి రమేష్ బాబు కు బ్రెయిన్ ఆపరేషన్ జరిగింది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో ఆదివారం మిత్ర ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి ఐదు వేల ఆర్థిక సాయం అందించారు, ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం



**మక్తల్, మేజర్ న్యూస్:** ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం సీయం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమని మఖ్తల్ ముదిరాజ్ సంఘ యూత్ నాయకులు మామిళ్ల పృథ్వీరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం రాష్ట్రంలోని ఏకైక ముదిరాజ్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ ఎనలేని కృషి చేశారని అన్నారు. ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన సీయం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సియం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ లకు ధన్యవాదాలు తెలిపారు. దీంతోపాటు తాజాగా ప్రకటించిన కార్పొరేషన్ చైర్మన్లు లో రాజేంద్ర నగర్ నియోజకవర్గంకు చెందిన జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు స్టేట్ డెయిరీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం మరింత సంతోషకరమని అన్నారు. ముదిరాజ్ ల కల అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ కు మార్పుపై సైతం త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## గిరిజనాభివృద్ధి సంస్థ చైర్మన్ కు ఘన సన్మానం



**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర గిరిజన అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమితులైన రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసీ విభాగం అధ్యక్షులు బెల్లయ్య నాయక్ ను ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో పలువురు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎస్టీసెల్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. పార్టీ పటిష్టత కోసం నిరంతరం పనిచేస్తున్న బెల్లయ్య నాయక్ కు గిరిజన అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంనాయక్, గద్వాల జిల్లా అధ్యక్షులు శివనాయక్, మహబూబ్నగర్ పట్టణ అధ్యక్షులు రవినాయక్, జిల్లా కోకన్వీనర్ రాంచందర్ నాయక్, కొల్లూరు ఎంపీటీసీ తులసిరాంనాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధారం గండిలో చెక్ పోస్ట్ ఏర్పాటు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర జిల్లా ఉన్నత అధికారుల ఆదేశానుసారం ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో చెక్పోస్ట్ ను ఏర్పాటు చేశారు వనపర్తి నాగర్ కర్నూల్ రెండు జిల్లాల మధ్య ఉన్న చెక్ పోస్ట్ ను ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు ఎన్నికల నిబంధనలు పాటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక పోలీస్ దళం సిబ్బంది ఉన్నారు.

## తిరుమలయ్య గుట్టపై ప్రత్యేక పూజలు - ముగిసిన ఉత్సవాలు





**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల శివారులోని చిన్నోని చెరువు సమీపంలో ఉన్న తిరుమలయ్య గుట్టపై వెలసిన తిరుమలేశునికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేశ్వర స్వామి పాదం మోపిన ప్రాంతంగా తిరుమలయ్య గుట్ట ఎంతో ప్రాచీన విశిష్టత కలిగినదిగా చెప్పబడుతున్నది. వెంకటేశ్వర స్వామి ఒక పాదం బాదేపల్లి గుట్టపై పెడుతూ రెండవ పాదాన్ని తిరుమలయ్య గుట్టపై మోపుతూ తిరుమల కెళ్ళి శిలా విగ్రహంగా మారి భక్తులకు దర్శనమిస్తున్నాడని పూర్వీకులు చెప్పగా భక్తులు విశ్వసిస్తూ ప్రతి ఏడాది తిరుమలయ్య ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తిరుమలయ్య ఉత్సవాలు శుక్రవారం మొదలవ్వగా ఆనాదిక వస్తున్న సాంప్రదాయం ప్రకారం బల్మూరు, లింగాల, అచ్చంపేట, నాగర్ కర్నూల్, తెలకపల్లి మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శనివారం బల్మూరు నుండి తీసుకొని వచ్చిన తిరుమలేశుని ఉత్సవ విగ్రహాన్ని రాత్రి తిరుమలయ్య గుట్టపైకి నిర్వాహకులు తీసుకెళ్లి అఖండ దీపాన్ని వెలిగించారు. భక్తులు చీకట్లో గుట్ట పైకి ఎక్కడ కష్టం కాబట్టి గుట్ట దిగువ భాగాన్నె భక్తులు హరినామ కీర్తనలు, భజనలు చేస్తూ జాగరణ చేశారు. ఆదివారం తెల్లవారుజామున అతి కష్టం మీద తిరుమలయ్య గుట్టను ఎక్కి స్వామివారి సన్నిధానాన్ని చేరుకొని తిరుమలయ్య స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కుబడులను తీర్చుకున్నారు. పూజారి తమటం సత్యనారాయణ ఆధ్వర్యంలో తిరుమలేశునికి అభిషేకాలు, కుంకుమార్చన, అఖండ దీపారాధన తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు సామూహికంగా భక్తిశ్రద్ధలతో తిరుమలేశుని ఆరాధిస్తూ భజనలు చేస్తూండగా తిరుమలేశుని ఉత్సవ విగ్రహాన్ని గుట్టపై నుంచి కిందికి తీసుకొచ్చి బల్మూరుకు తీసుకెళ్లడంతో ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. గత మూడేళ్లుగా సమంతకమణి, బాలకృష్ణ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంతో విశిష్టత కలిగిన తిరుమలేశుని ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చే భక్తులకు త్రాగునీటి వసతి కల్పించడంలో భాగంగా వాటర్ బోర్ వేయించాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు పలువురు కోరారు. అదే విధంగా అడవిలో గుట్టకు దిగువ భావన ఉత్సవాలకు వచ్చే భక్తులు రాత్రి వేళలో చీకట్లో భయాందోళన గురవుతున్నారని కాబట్టి కరెంటు సౌకర్యాన్ని కూడా కల్పించాలని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రఘునందన్, వెంకటనారాయణ, శ్రీశైలం, భాస్కర్, శ్రీను, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలి....

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశ%శీ% పార్టి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.ఆంజనేయులు అధ్యక్షతన కల్వకుర్తి లోని యుటిఎఫ్ భవన్ లో జరిగింది, సమావేశానికి జాన్ వెస్లీ హాజరై మాట్లాడుతూ మతోన్మాదంతో దేశంలోని ప్రజల మధ్య వైశమ్యాలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకునేందుకు కుట్రలు పన్నుతున్నదని మండిపడ్డారు. మతం, కులాన్ని అడ్డం పెట్టుకొని దేశంలో అశాంతిని నెలకొల్పి అధికారంలోకి రావాలని బీజేపీ ఎత్తుగడ వేస్తుందని జాన్ వెస్లీ విమర్శించారు. బీజేపీ పాలనలో దేశం లో అవినీతి పెట్టరేగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలని కార్పొరేట్ శక్తులకు అప్పచెబుతూ దేశంలో బడా బాబులకు బీజేపీ కొమ్ముకాస్తున్నదని తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. దేశంలో సామాన్య ప్రజల కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేయడం లేదని కేవలం ఆదాని , అంబానీల కోసమే పనిచేస్తున్నాన్నదని విమర్శలు సంధించారు. ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో బీజేపీ సర్కార్ అవినీతిని చట్టబద్ధం చేసే ప్రయత్నం చేసిందన్నారు. కార్పొరేట్ శక్తులు ఇచ్చే ఎలక్ట్రోరల్ బాండ్ల తో విచ్చలవిడిగా డబ్బులు పెట్టి మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నదని దుయ్యబట్టారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను సైతం బీజేపీ తుంగలతో కే ప్రయత్నం చేసింద%శీ%టే రాజ్యాంగం పై ఎంత గౌరవం ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపిని ఎన్నికల్లో ఓడిస్తేనే దేశానికి మంచి రోజులు వస్తాయని జాన్ వెస్లీ పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు , కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. శ్రీనివాస్, సి. ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు మల్లయ్య, బాల్ రెడ్డి, బాలస్వామి, నరసింహ, ఈశ్వర్ ,శంకర్, మల్లేష్, దశరథం ,అశోక్, శివ వర్మ తదితరులు ఉన్నారు.

## ఈనెల 21న చలో హైదరాబాద్ విజయవంతం చేయండి..



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఎండి సైదులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను నమ్మించి మోసం చేయడం జరిగిందని అట్టి ప్రభుత్వానికి కార్మికులు పెద్ద ఎత్తున గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం జరిగింది. కాగా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం. ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల వ్యవధిలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వేతనాలు పెంచుతామని వారి మేనిఫెస్టోలోతెలియజేశారు కాగా గ్రామపంచాయతీ కార్మికులకు ప్రస్తుతానికి ఏడు ఎనిమిది నెలలుగా వేతనాలే లేకుండా పోయాయని కార్మికుల కుటుంబాలు వేతనాలు లేని కారణంగా పస్తులు ఉండే పరిస్థితి వచ్చిందని ఒంటి డొక్కుతో కార్మికులు పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ పంచాయతీ సెక్రెటరీలను స్పెషల్ ఆఫీసర్లను వేతనాలని అడుగుతుండగా. అధికారులు డిజిటల్ కీలు ఇంకా రాలేదని చెక్ పవర్ సాంక్షన్ కాలేదని తెలియజేస్తున్నారు కావున కార్మికుల కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియచేయడం కోసం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు ఆయన తెలియజేశారు. మార్చ్ 21 వ తారీఖు నాడు గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో కమిషనర్ కార్యాలయం చేరుకోవాలని సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో %ఎ్ఈబ% జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్ . గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్. మండల ప్రధాన కార్యదర్శి లింగస్వామి. వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు. గాలయ్య సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక

### - ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం - ఎమ్మెల్యే. జి. మధుసూదన్ రెడ్డి





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే. జి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం పర్దీపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వార్డ్ సభ్యులు శేఖర్, తెలుగు రమేష్, తెలుగు శంకర్, మాసన్న, బొంబాయి సంజీవ, మేస్త్రీల సంఘం అధ్యక్షులు రతనయ్య, ఉప అధ్యక్షులు వెంకన్న మరియు బిజెపి పార్టీకి చెందిన బూత్ అధ్యక్షులు బాల్ రెడ్డి తో పాటు 60 మంది బిఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు గోప్య నాయక్ తాండ కు చెందిన భాస్కర్ నాయక్, కిషన్ నాయక్, జయరామ్ నాయక్, వెంకటేష్ నాయక్, గోపాల్ నాయక్ తదితరులు ధమగ్నాపూర్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే . జి. మధుసూధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అన్ని వర్గాల సంక్షేమం కై ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు వెంకటేష్ ముదిరాజ్, శివన్న ఆనంద్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి.



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దేశాయిపల్లి లో సీపీఎం గ్రామ శాఖ అధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు రాసే విధ్యార్థులకు ప్యాడ్ లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సి పి ఎం జిల్లా నాయకులు అంజిలయ్య గౌడ్ భాస్కర్ లు మాట్లాడుతూ మన గ్రామ విద్యార్థులు పదవ తరగతి లో కష్ట పడి చదివి పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. మీరు భవిష్యత్ లో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోని లక్ష్య సాధన దిశగా వెళ్ళాలని కొరారు. మన గ్రామ విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించి మన గ్రామ ప్రతిష్టను జిల్లా రాష్ట్ర స్థాయిలో నిలపాలని అన్నారు.కార్యక్రమంలో నాయకులు అంజప్ప, భాస్కర్ రెడ్డి, రాములు, హాన్మంతు, గోవిందు, నవీన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్:** దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కి చెందిన యాదవ సంఘం ముఖ్య నాయకులు, మరియు 50 మంది కార్యకర్తలు తదితరులు గోపన్ పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన జిఎంఆర్. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, గోపన్ పల్లి శ్రీకాంత్ రెడ్డి, ఫకీర్ అన్న, సురేందర్ రెడ్డి ,బుచ్చన్న, లక్ష్మణ్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత ను వెంటనే విడుదల చేయాలి ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్

**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడం మోడీ రేవంత్ రెడ్డి కలిసి ఆడుతున్న డ్రామాలు అని వెంటనే కవితను విడుదల చేయాలని ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు కవిత



అరెస్టుకు నిరసనగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే ఈడి పేరుతో అరెస్టు చేయడం విడ్డూ రంగ ఉందని వెంటనే కవితను విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ ధర్నా కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులిందర్ రెడ్డి రైతు సమితి మండల అధ్యక్షులు నెలికంటి మహేశ్వర్ రెడ్డి ఎంపిటిసి శీర్లం బాలస్వామి టీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## జన్మదిన వేడుకలో పాల్గొన్న - జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ

**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని అమరావాయి గ్రామానికి చెందిన జనార్ధన్ గౌడ్ మనవరాలు మొదటి జన్మదిన వేడుక పట్టణంలోని హరిత హోటల్ నందు జిల్లా పరిషత్



చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై నిండు నూరేళ్లు ఆయుషు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని భగవంతుని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, మల్లెందొడ్డి మద్దిలేట్టి,శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ గౌడ్, తిమ్మరెడ్డి,ఇలియాస్, కృష్ణ, రాము తదితరులు ఉన్నారు.

## ప్రేమ పేరుతో అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు

### - షీ టీం అధికారి వెంకటయ్య




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సార్వత్రిక అధ్యయన కేంద్రంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ ఆదేశాల మేరకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించినట్లు షీ టీం అధికారి వెంకటయ్య తెలిపారు. నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ సందర్భంగా ఆదివారం రోజు తరగతులకు హాజరైన అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు షీ టీం పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ప్రభావం వల్ల మరియు టెక్నాలజీ పెరిగిపోవడం వల్ల అమ్మాయి లపై దాడులు పెరిగిపోతున్నాయని దినిని ధైర్యంగా ఎదుర్కోవాలని విద్యార్థులకు సూచించారు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు అమ్మాయిలను ఎవరైనా బ్లాక్ మెయిల్ చేస్తే ఎటువంటి భయాందోళనకు గురికాకుండా వెంటనే షీ టీం నెంబర్ 8712657676 కు లేదా 100 నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారు పేరు బయటకు రాకుండానే మూడో కంటికి తెలియకుండా వారి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.అదేవిధంగా సమాజంలో ఎవరైనా మహిళలను ఆకతాయిలు వేధింపులకు గురి చేస్తున్న మరియు ప్రేమ పేరుతో వేధిస్తున్న షీ టీం కు సమాచారం అందించాలని తెలిపారు. ఆడ పిల్లలకు అండగా ప్రతిరోజు 24 గంటల పాటు షీ టీం అందుబాటులో ఉంటుందని గుర్తు చేశారు. ఎటువంటి పరిస్థితులలోనూ అమ్మాయిలను వేధిస్తున్న వారిపై పోలీసు శాఖ ఉపేక్షించేది లేదని ఆకతాయిలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూత్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం


**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం నందు యూత్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై విజయభాస్కర్ హాజరయ్యారు. ఎస్సై విజయభాస్కర్ మాట్లాడుతూ రక్తదానం మహా దానమని ఎంతోమంది ప్రాణాలను





కాపాడుతుందని,ఆరోగ్యంగా ఉన్న ప్రతి వ్యక్తి 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయసుగల వ్యక్తులు రక్తదానం చేయవచ్చని,అలా రక్తదానం చేసిన వ్యక్తి సరియైన పోషకాహారం తీసుకుంటే 3 నెలలలోపు రికవరీ అవుతారని,మరియు రక్తం కూడా శుద్ధి చేయబడుతుందని అన్నారు.భవిష్యత్ లో యూత్ ఫౌండేషన్ వారు ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలు కాపాడే ప్రాణదాతలు కావాలని అన్నారు.ఈకార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు తాహెర్, కాంగ్రెస్ నాయకులు మద్దిలేటి అంజిబాబు టిఆర్ఎస్ నాయకుడు రాము యూత్ సభ్యులు మధు,ప్రవీణ్,మహేష్,చంటి,అక్షయ్ డా వెనిమా తేజ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాజమూర్లో ఘనంగా మల్లీశ్వరి దేవి అమ్మవారి బోనాల ఉత్సవాలు







**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న రాజాపూర్ గ్రామ సమీపంలో మ్యాదరి కులస్తులకు చెందినటువంటి మల్లీశ్వరి దేవి అమ్మవారి బోనాల బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆదివారం నాడు. రాజమూర్ మ్యాదరి.కులస్తులకు.చేందినటువంటి మహిళలు చిన్నారులు యువకులు గ్రామ పెద్దలు తమ పిల్లాపాపలతో కలిసి.మల్లీశ్వరి దేవి అమ్మవారికి తీపి నైవేద్యంగా మహిళలు బోనంకొండలో అమ్మవారికి తీసుకుని వచ్చి. ఆలయం చుట్టూ తలపై బోనం కొండలు పెట్టుకొని ప్రదక్షిణాలు చేసి. పిల్లాపాపలతో మా గ్రామాన్ని చల్లగా దీవించమ్మా అంటూ మ్యాదరి కులస్తుల కుల దేవత ఇష్టదైవం అయినటువంటి మల్లీశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు అలంకరణలు చేపట్టారు. అనంతరం వచ్చినటువంటి భక్తులకు కార్యక్రమాన్ని చేపట్టారు.. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు అరుణ్ కుమార్.ఆంజనేయులు.రవి రమేష్.బాలకృష్ణ .గ్రామ పెద్దలు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల ప్రజా పాలనలో ఎమ్మెల్యే శ్రీహరి పాత్ర ఎనలేనిది

### - మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ.రవికుమార్

**మక్తల్,మేజర్ న్యూస్:** ప్రజా ప్రభుత్వం పాలనలో100 రోజులపాలన పూర్తి చేసుకున్న మక్తల్ నియోజక వర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరిని మక్తల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది, మక్తల్ నియోజకవర్గం అభివృద్ధిలో%ు% సంక్షేమ కార్యక్రమాలలో నియోజవర్గనే అభివృద్ధి పథంలో నడిపించడం జరిగింది, అభివృద్ధి పథంలో తీసుకుంటే11 కోట్ల వ్యయంతో మక్తల్ నియోజకవర్గం లో సీసీ రోడ్లు%ు% డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగింది, ముంపు గ్రామాలకు నిధులు తీసుకురావడంలో తన పాత్ర ఎనలేనిది సంగబండ గ్రామ నిర్వాసితులకు12 కోట్ల నిధులు వారి అకౌంట్లో జమ చేయడంలో ప్రధాన పాత్ర పోషించడం జరిగింది, పెండింగ్ లో ఉన్న ఉజ్జల్లి గ్రామ భూనిర్వశితులకు13 కోట్ల, కొత్త గార్లపల్లి భూ నిర్వాసితులకు 1 కోటి 19



లక్షల రూపాయల బకాయిలు త్వరలో వారి అకౌంట్లో పడేటట్లు అధికారులతో మాట్లాడి సమస్యను కొలిక్కి తీసుకోవడంలో తన వంతు పాత్ర ఎనలేనిది, అంతేకాకుండా ఆర్ఆర్ సెంటర్ గ్రామాలైన అనుగొండ, అంకెన్ పల్లి, గడ్డంపల్లి, భూత్పూర్, దాదనపల్లి గ్రామ నిర్వాసితులకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే వచ్చేటట్టుగా ఉపముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక శాఖ మంత్రివర్యులు బట్టి విక్రమార్క తో %ు% నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో మాట్లాడడం జరిగింది , మరి ముఖ్యంగా విద్యా వ్యవస్థను మెరుగుపరిచే క్రమంలో నియోజకవర్గం లో నిరుపేద విద్యార్థులు విద్య లో రాణించే విధంగా డిగ్రీ కాలేజీ ఏర్పాటులో కీలక పాత్ర వహించడం జరిగింది, నిరుపేద కుటుంబాలకు ఆరోగ్యశ్రీ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చే విధంగా కృషి చేయడం జరిగింది, మరి ముఖ్యంగా కొడంగల్ –నారాయణపేట ఎత్తిపోతల పథకాన్ని మక్తల్ – కొడంగల్ – నారాయణపేట ఎత్తిపోతుల పథకంగా పేరును మార్పు చేయడంలో తన పాత్ర ఎనలేనిది ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్, విగ్నేశ్వర్ రెడ్డి, వాసు, నూరుద్దీన్, ఫయాజ్ ,కల్లూరి గోవర్ధన్, సత్యారం రవికుమార్ , బోయ వెంకటేష్, గుంతలి రవికుమార్, మిస్కిన్ నాగరాజ్, నారాయణ, పెద్దింటి మల్లేష్, గుడెబల్లూరు నాగరాజ్ ,సూర్య కుమార్, బోయ నరసింహ, పీర్ పాషా, వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపిక

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గద్వాలలో విద్యార్థుల సృజనాత్మక శక్తిని పెంపొందించేందుకు జిజ్ఞాసను కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్, హైద్రాబాద్ వారు ప్రతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ జిజ్ఞాస నిర్వహించాలని ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్రం మొత్తంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిద సబ్జెక్ట్ విభాగం నుండి 1033 స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ జిజ్ఞాసను పంపగా, 290 జిజ్ఞాస ప్రదర్శనకు రాష్ట్రస్థాయిలో ఎంపికయాయి. అందులో గద్వాల ఎంఏఎల్డి నుండి ఎంపికైన స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ జిజ్ఞాసలో ఆంగ్లము, గణితం, రాజనీతిశాస్త్రం, చరిత్ర, రసాయన శాస్త్రం సబ్జెక్ట్ నుండి ఐదు ఎంపిక అయ్యాయి. ఎంపికైన వివిధ సబ్జెక్ట్ సూపర్ వైజర్లు కృష్ణమూర్తి, మనోజ్ కుమార్, డాక్టర్ శ్రీపతినాయుడు, బిక్యానాయక్, భాస్కర్ లకు, విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు. త్వరలో కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, హైద్రాబాద్ నుండి సమాచారం అందిన వెంటనే రాష్ట్రస్థాయిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శన ఉంటుందని, అందుకు సూపర్వైజర్లు, విద్యార్థులు సంసిద్ధం కావాలని ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా తెలిపారు.

## జితేందర్ రెడ్డి పార్టీ మారిన మోడీపై ప్రేమ తగ్గలేదు
### - నాగు రావు నామోజీ



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి లక్ష్మీపార్వతి పార్టీ తెలుగుదేశం పార్టీ, టీఆర్ఎస్ ,బిజెపి కాంగ్రెస్ పార్టీలు అన్నీ అయిపోయినాయి .ఇక మిగిలింది ఎంఐఎం పార్టీ ఒకటే ఏ పార్టీలో ఉన్న ఆయన మాత్రం మోడీ మంచితనాన్ని బిజెపి పైన ఉన్న ప్రేమ మర్చిపోలేదని నాకు రావు నామోజీ ఆదివారం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్లో పోయిన వారి కుమారుడు మిథున్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ వాళ్ళ మధ్యలో ఉండి పత్రికా సమావేశంలో మాట్లాడిన మాటలు చూస్తే వారికి ప్రధాని మోడీ బిజెపి పట్ల ఉన్న అభిమానం బయటపడుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ ఒక సముద్రం లాంటిది పోయే నీరు పోతా ఉంటుంది వచ్చి చేరే నీరును చేర్చుకుంటుంది. అదేవిధంగా పార్టీని నమ్మి వచ్చే వాళ్లను పార్టీలో చేర్చుకుంటుంది స్థిరత్వం లేని చంచల గుణమున్న వ్యక్తులు పార్టీని విడిచి వెళు తుంటే వద్దనేది లేదు అది వారికే వారి భవిష్యత్తుకే నష్టం చేకూరుతుందన్నారు. పార్టీకి ఎలాంటి నష్టం జరగదు రాజకీయాల్లో ఓపిక అనేది ముఖ్యం పదవులు రాలేదని పార్టీని తిడుతూ బయటికి వెళ్తే వారి క్యారెక్టర్ పైనే ప్రభావం పడుతుందన్నారు. పార్టీకి పార్టీ గౌరవానికి ఏమాత్రం ప్రభావం ఉండదన్నారు.

## నేటి నుండి పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం.
## దేవరకద్రలో మూడు సెంటర్లు ఏర్పాటు



దేవరకద్ర మేజర్ న్యూస్ : నేటి నుండి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతున్నాయని ఈ సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంటర్లలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని దేవరకద్ర ఎంఈఓ జయశ్రీ తెలిపారు సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలు రాసేందుకు వచ్చేటటువంటి విద్యార్థులు గంట ముందే ఎగ్జామ్ సెంటర్ హాల్లో ఉండాలని ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా లేట్ కావద్దని వారు సూచించారు. దేవరకద్రలో శ్రీవాణి స్కూల్. బాయ్స్ హై స్కూల్ .గర్ల్స్ హై స్కూల్. ఈ.మూడు సెంటర్ లో ఏర్పాటు చేశామని మూడు సెంటర్లలో విద్యార్థులు మొత్తం సంఖ్య.712.. మంది విద్యార్థులు ఉన్నారని వారు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన బి ఆర్ ఎస్ నాయకులు వజ్రాల రమేష్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో 17 మంది 10వ తరగతి విద్యార్థినులకు బిఆర్ఎస్ నాయకులు వజ్రాల రమేష్, వార్డెన్ పద్మజ ఆధ్వర్యం లో ఫ్యాడ్ లు, పెన్నులను ఆదివారం పంపిణీ చేశారు. విద్యార్థులు పది పరీక్షలలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించాలని వజ్రా రమేష్ అన్నారు.

## 10 వ తరగతి పరీక్షలు జరుగు కేంద్రాల చుట్టు 144 సెక్షన్ విధించబడును
### - జిల్లా ఎస్పీ రీతిరాజ్



**గద్వాల మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా తేదీ 18.03.2024 నుండి ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగనున్న దృష్ట్యా జిల్లా లో 10 వ తరగతి పరీక్షలు జారిగే 41 పరీక్ష కేంద్రాల దగ్గర పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేయడం తో పాటు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. 41 పరీక్షా కేంద్రాలలో 7378 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నరని, ఈ సందర్భంగా పరీక్షలు జరిగే రోజున భద్రతా చర్యల నిమిత్తము కొన్ని ముఖ్యమైన సూచనలు తప్పనిసరిగా అమలు చేయబడునని మరియు 10వ తరగతి పరీక్షలు ఈ సంవత్సరం 7 పేపర్లుగా ఎస్ ఎస్ సి బోర్డ్ కుదించడం జరిగిందనీ ఈ విషయాన్ని విద్యార్థులు గ్రహించాలని, విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్షలు వ్రాయాలని ఎవరూ కుడా వత్తిడికి గురి కావద్దు అనీ సూచించారు. పరీక్షల దృష్ట్యా ప్రజలు మరియు విద్యార్థులు పోలీస్ వారి సూచనలూ పాటించి సహకరించాలని ఎస్పీ సూచించారు. పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ విధించబడును, ఇద్దరూ అంతకంటే ఎక్కువ మంది గుమి కూడా రాదు. పరీక్షా కేంద్రాల దగ్గర అన్ని జిరాక్స్ సెంటర్స్, మూసి వేయబడును. విద్యార్థులు మాత్రమే పరీక్ష కేంద్ర%శీ%/ హాలు లోకి ప్రవేశము కలదు. గేటు మూసివేసిన తర్వాత లోపలికి అనుమతించరు. విద్యార్థులకు, ఇన్విజిలేటర్స్ మరియు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ కూడా పరీక్షా కేంద్రములోనికి మొబైల్ ఫోన్స్ స్మార్ట్ వాచెస్ అనుమతి లేదు. పరీక్షా కేంద్రంలో ఏమైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు డయాల్- 100 గాని లేక సంబంధిత పోలీసులకు గాని ఫిర్యాదు చేయగలరు.

## ధిక్కార స్వరానికి ప్రతీక " గద్దెనెక్కినంక "



**పాలమూరు మేజర్ న్యూస్ :** పాలమూరు యువకవి కె.పి..లక్ష్మీనరసింహ రచించిన " గద్దెనెక్కినంక " దీర్ఘ కవిత ధిక్కార స్వరానికి ప్రతీక అని పలువురు వక్తలు పేర్కొన్నారు. పాలమూరు సాహితి, పాలమూరు యువకవుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో గల లుంబిని హైస్కూలులో " గద్దెనెక్కినంక " పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ఆవిష్కర్తగా విచ్చేసిన ప్రముఖ కవి వల్లభాపురం జనార్ధన మాట్లాడుతూ లక్ష్మీనరసింహ రచించిన "గద్దెనెక్కినంక" పుస్తకంలో కవి మనువు సృష్టించిన చాతుర్వర్ణ వ్యవస్థలోని లోపాలను ఆవిష్కరిస్తూ రచన చేశారన్నారు. వచన కవిత నుంచి దీర్ఘ కవితలోకి అరంగేట్రం చేసిన లక్ష్మీనరసింహను అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ లక్ష్మీనరసింహ కవిత్వం సమకాలీనతను ప్రతిబింబిస్తుందన్నారు. సమాజంలోని రుగ్మతలను అంశాలుగా తీసుకుని రచనలు చెయ్యడం అభినందించదగ్గ విషయమన్నారు. కాలంతో పాటు నడుస్తున్న కవియని ప్రశంసించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన కె. లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని కొందరు భ్రష్టుపట్టించడం దురదృష్టకరమన్నారు. సమసమాజాన్ని కాంక్షించిన అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొందరు భ్రష్టుపట్టిస్తున్నారన్నారు. మరొక అతిథి డా. పరిమళ్ మాట్లాడుతూ లక్ష్మీనరసింహ కవిత్వంలో ఆవేదన, ఆక్రోశం కనిపిస్తుందన్నారు. సమాజంలో మనుషులు కుల, మతపరంగా విభజన రేఖలు గీసుకుని జీవిస్తుండబం దురదృష్టకరమన్నారు. సమాజంలో మనుషులంతా ఒకటేననే భావనను వ్యక్తపరిచారు. పుస్తక సమీక్ష చేసిన విఠలాపురం పుష్పలత మాట్లాడుతూ మనువు సృష్టించిన చాతుర్వర్ణ వ్యవస్థలో ఇంకా బతుకుతున్నామన్నారు. నేటి కంప్యూటర్ యుగంలోనూ మనుషులు మారలేకపోవడం సమాజ దైన్యాన్ని తెలియజేస్తుందన్నారు. గ్రంథ స్వీకర్త, ప్రముఖ న్యాయవాది బెక్కెం జనార్దన్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలోనూ ఇంకా మనుషులు కుల, మత చట్రంలో బతుకుతుండడం బాధేస్తుందన్నారు. మూడు శాతంలేని వారే ప్రజాస్వామ్యాన్ని పరిపాలిస్తుండడం శోచనీయమన్నారు. కార్యక్రమ సమన్వయకర్త, యువకవి బోల యాదయ్య మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ కవిత్వంలో ప్రధానంగా గాఢత కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నగంటి ప్రభాకర్, ఖాజా మైనోద్దీన్, పులి జమున, కె.ఎ.ఎల్. సత్యవతి, రావూరి వనజ, గుడిపల్లి నిరంజన్, వహీద్ ఖాన్, ఎదిరేపల్లి కాశన్న, ముచ్చర్ల దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి



- వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలి
- రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఉమ్మల్ల రాములు
- చిన్నారెడ్డి కి వినతిపత్రం అందజేసిన వాల్మీకి బోయలు

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వాల్మీకి బోయ ఫెడరేషన్ ఏర్పాటు చేసి, బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలని రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఉమ్మల్ల రాములు పేర్కొన్నారు. ఆదివారం వాల్మీకి బోయిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి వాల్మీకి ఫెడరేషన్ గురించి, వాల్మీకుల ఎస్టీ జాబితా చేర్చే విషయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఫెడరేషన్ ఎత్తేశారని, మొన్న తీసుకున్న క్యాబినెట్ నిర్ణయంలో వాల్మీకి ఫెడరేషన్ లేకపోవడం చాలా బాధ కలిగించిందని, వాల్మీకి బోయలను గత ప్రభుత్వంలో కెసిఆర్ మాకు ఎస్టీ హెూదా ఖచ్చితంగా కల్పిస్తామని మమ్ములను నట్టేట ముంచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు రఘుపతి నాయుడు, గొంది నాగార్జున, నరసింహనాయుడు, చిన్న అంజి, సురేష్, శివయ్య నాయుడు, వెంకటేష్, రామచంద్రయ్య, యశ్వంత్, వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా అశ్విని రాధమ్మ నియామకం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా అశ్విని రాధమ్మకు జిల్లా అధ్యక్షులు డి. నారాయణ నియామక పత్రం అందజేశారు. పెద్దమందడి గ్రామానికి చెందిన అశ్విని రాధమ్మ భారతీయ జనతా పార్టీలో కార్యకర్తగా ప్రారంభించి రెండు పర్యాయాలుగా మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ, నేడు జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా అశ్విని రాధమ్మ మాట్లాడుతూ బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా నన్ను ఎంపిక చేసిన జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్, బి.శ్రీశైలం, జ్యోతి రమణ లకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షురాలుగా పార్టీ విస్తరణకై నిరంతరం శ్రమించి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర సహా కోశాధికారి జ్యోతి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ బండారు కుమారస్వామి, ఏ సీతారాములు, ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారి భూసెట్టి శీను, పార్లమెంట్ కో కన్వీనర్ ప్రవీణ్ ,మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు కల్పన, జిల్లా కార్యదర్శులు చిత్తారి ప్రభాకర్, ముప్పూరు చెన్నయ్య, బోయెల్ల రామ్మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు సుగురు లక్ష్మి, కవిత, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు రెడ్డి సేవాసమితి సేవలు అభినందనీయం



- మహబూబ్‌నగర్ రాజాబహదూర్ రెడ్డి కన్వెన్షన్ లో పాలమూరు సేవా సమితి 22వ వార్షికోత్సవ వేడుకలు,
- ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ,
- పాలమూరు రెడ్డి సేవాసమితికి తన సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి : డీకే అరుణ

మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ : ఆదివారం జిల్లా కేంద్రంలో రెడ్డి సేవా సమితి కార్యక్రమం నిర్వహించారు. బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ మాట్లాడుతూ రెడ్డిలు అంటే ఉన్నత వర్గాలన్న భావన ఉంది.. కానీ వాస్తవానికి రెడ్డిలు భూమిని నమ్ముకున్నవారు. అన్ని వర్గాల క్షేమం కోరే వారు అన్నారు. అన్ని కులాలను ఆదరించేదే రెడ్డికులమన్నారు. అన్నివర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్న పాలమూరు రెడ్డి సేవాసమితి కృషి అభినందనీయం అన్నారు. అగ్రవర్ణాల్లోని నిరుపేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నది కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నది కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే అన్నారు. రెడ్డిసేవాసమితి అంటే కేవలం రెడ్డిల కోసం ఏర్పడిందికాదు అన్ని వర్గాల కోసం ఏర్పండిందన్నారు. రెడ్డిల కోసం కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తున్నాం అని చెబుతున్నారు. కానీ అవి నామమాత్రంగానే మిగిలి పోతున్నాయి. వాటివల్ల రెడ్డి వర్గాలకు ఉపయోగపడింది ఏమి లేదన్నారు.

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం: ఈటెల



వినతి పత్రం అందజేస్తున్న పద్మశాలి సంఘ నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 17): బిజెపి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. ఆదివారం నాగారం మున్సిపాలిటీలో పద్మశాలి సంఘం నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. మల్కాజిగిరి నుండి ఎంపీగా పోటీ చేస్తున్నందున తనను గెలిపియాలని ఈ సందర్భంగా కోరారు. పద్మశాలీల అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు పద్మశాలి మార్కండేయ భవన నిర్మాణానికి తమ సహాయ సహకారాలు అందించాలని, పద్మశాలి స్మశాన వాటిక అన్యాక్రాంతం కాకుండా రక్షణ కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి , పద్మశాలి సంఘం అధ్యక్షులు కూరపాటి నాగేశ్వర్ రావు,ఉపాధ్యక్షులు వెంగల మధుసూదన్, అక్కాల సురేష్, దుదుక రమేష్, మంత్రి వెంకటేష్, మాన్న ఆనంద్, ఇరుకుల శ్రీనివాస్ ,పెంట చంద్రమౌళి,చిలివర్ నర్సింగ్,భూపతి, రాజయ్య, బాలరాజ్,శ్రీశైలం, బలనర్సింహ,సాగర్, నరేందర్, మహిళా సంగ నాయకులు వెంగల పద్మ, మహిళా సభ్యులు పాల్గొన్నారు.



ఈటెలను మర్యాదపూర్వకంగా కలిసిన మహిళలు

## పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌కు సన్మానం



పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ బి.పకీరప్ప తదితరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 17): సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భంగా ఆదివారం హస్నాబాద్, పర్సాపూర్, బొంరాస్‌పేట్ మండలంలోని లింగన్‌పల్లి మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు బి.పకీరప్ప, సయ్యద్ అంజద్, కాశప్ప, పీఏసీఎస్ చైర్మన్, ఆర్యవైశ్య సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కటకం శివకుమార్‌గుప్త, కొడంగల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, దానప్పయాదవ్, మురారి వశిష్ట, జయతీర్థచారి, నర్సన్‌గౌడ్, సయ్యద్ మునీర్, రాజేందర్, రమేశ్ తదితరులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నేత గురునాథ్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించడం హర్షనీయమన్నారు.

# హనుమాన్ దేవాలయ నిర్మాణానికి లక్ష విరాళం

### మారుతీ కిరణ్



విరాళం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 17): దోమ మండల పరిధిలోని మైలారం గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి, బిజెపి పరిగి నియోజక వర్గం ఇంచార్జ్ మారుతి కిరణ్ లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం దేవాలయాన్ని సందర్శించి, కమిటీ సభ్యులతో ఆలయం నిర్మాణ పనుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మారుతి కిరణ్ మాట్లాడు తూ... ప్రతి గ్రామంలో ఆలయాల పునర్నిర్మాణం, హైందవ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటు పాడాలని, అందుకు నా పక్షాన, భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. పరిగి నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల్లో ఆలయాల పునర్నిర్మాణం కోసం ఆర్థికంగా తనవంతు సహాయం చేస్తున్నానని, అదేవిధంగా హైందవ ధర్మ పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాలను అందిస్తున్నానని అన్నారు. ఎన్నికలతో సంబంధం లేకుండా హిందూ ధర్మ కార్యక్రమాలను చేస్తున్నానని అన్నారు. అనంతరం వారి సేవలను అభినందిస్తూ, ఆలయ కమిటీ సభ్యులు మారుతి కిరణ్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజెపి జిల్లా ఉపాధ్యక్షులు మోత్కూర్ సర్పంచ్ కేశవులు, టెలికాం అడ్వైసరి కమిటీ సభ్యులు హరికృష్ణ, బీజేపీ జిల్లా నాయకులు ఆంజనే యులు, ఆలయ కమిటీ సభ్యులు బోయిని గోవర్ధన్, మొగులయ్య, ఉప సర్పంచ్ నర్సింలు, బీరప్ప, వెంకటేష్, రాంచందర్, దాసు, బాలరాజ్, గ్రామ పెద్దలు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమంగా రోడ్డు నిర్మాణం

- ఎలాంటి అనుమతులు లేకుండానే రోడ్డు నిర్మించిన రియల్ ఎస్టేట్ వ్యాపారి



ప్రభుత్వ భూమిలో రోడ్డు వేసిన దృశ్యం

పెద్దేముల్, మేజర్‌న్యూస్ (మార్చి 17): పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 178 ప్రభుత్వ భూమి (లావుని పట్టా )లో ఒక రియలేస్టేట్ వ్యాపారి ఏథేచ్చగా రోడ్డు నిర్మాణం చేశాడు. ఈ ప్రభుత్వ భూమిని ఆనుకుని తను కొనుగోలు చేసిన పట్టా భూమి ఉండడంతో ఆ భూమిని అమ్ముకోవడానికి ఈ నిర్మాణం చేసినట్టు సమాచారం. కాగా ఆ వ్యాపారి తెలివిగా... ఆ ప్రభుత్వ భూమిలో లావుని పట్టా కలిగిన ఒక వికలాంగుడైన రైతుకి కొంత డబ్బును ఆశగా చూపి, ఈ రోడ్డు నిర్మించాడు. ఒకవేళ రెవెన్యూ అధికారులు ప్రశ్నిస్తే నేను విలాలంగుడిని నాకు నా పొలంలో తిరుగుటకు రోడ్డు నిర్మించుకున్నానని చెప్పమని సలహా కూడా ఇవ్వడం కుడా జరిగింది. కానీ ఇలాంటి అక్రమార్కుల చేతుల్లో ప్రభుత్వ భూములు నాశనం కాకుండా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజల దాహార్తి తీర్చడానికి బిఎన్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బైనగారి వెంకటేష్

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 17) : వేసవి ఎండలు పెరుగుతుండడం తో ప్రజల దాహార్తి తీర్చడానికి బిఎన్ఆర్ ట్రస్టు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మేడ్చల్ నియోజకవర్గం టిడిపి పార్టీ ఇన్‌చార్జ్ బైనగారి వెంకటేష్ అన్నారు. ఘట్‌కేసర్ గ్రామ పరిధి ప్రతాప్ సింగారం చౌరస్తాలో శ్రీ సాయితేజ రియల్ ఎస్టేట్ కార్యాలయం ముందు బిఎన్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ బైనగారి నాగరాజు తండ్రి బైనగారి రాములు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చడానికి స్వచ్ఛంద సంస్థలు విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. బిఎన్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైనగారి సత్తయ్య, నాయకులు తరిణి మహేంద్ర చారీ, చిలుక నర్సింగ్ యాదవ్, కె.లక్ష్మయ్య యాదవ్, ఎడ్ల అంజనేయులు యాదవ్, రమేష్, పాస్టర్ శ్రీమూర్తి , మహేష్ గౌడ్, బైనగారి నీరజ, ముఖేష్ పటేల్, ఆకుల లక్ష్మణ్ యాదవ్, కుటుంబ సభ్యులు అందాలు, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్



వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 17): రంజాన్ ఉపవాస దీక్షలో భాగంగా ఆదివారం వికారాబాద్ పట్టణంలోని ఏ.ఎం ఫిట్నెస్ ఇమ్రాన్ జిమ్ సెంటర్ లో జిమ్ నిర్వాహకులు ఇమ్రాన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విందులో పాల్గొన్న ఆయన ఇమ్రాన్ ఇతర ముస్లిం సోదరులకు ఫ్రూట్స్, జ్యూస్ అందించి ఉపవాసాన్ని విరమింప చేశారు. అనంతరం శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ రోజా పేరుతో కఠోర ఉపవాసం చేసే ముస్లిం సోదరు నియమా నిష్టలతో రంజాన్ మాసంలో ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షలు చేస్తారని అన్నారు. తెలంగాణ అంటేనే గంగా యమునా తైజీబ్, హిందూ, ముస్లిం సోదరులు అన్నదమ్ముల కలిసిమెలిసి రంజాన్ ఉపవాస దీక్షలలో పాల్గొనడం శుభ సూచికం అన్నారు. హిందూ ముస్లిం సోదరులు ఎప్పుడు ఇలాగే కలిసి ఉండాలని కోరారు. ఈ ఇఫ్తార్ విందులో వికారాబాద్ పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు రియాజ్, అమీర్, సుజీత్, మటమ్మ, పద్మాకర్, సంతోష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



వైద్య సేవలు చేసుకుంటున్న కార్పోరేటర్ స్వాతి కృష్ణ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 17): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని శ్రీ కాకతీయ పాఠశాల ఆవరణంలో ఆదివారం నీలిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా కార్పోరేటర్ బొడిగె స్వాతికృష్ణాగౌడ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నీలిమ హాస్పిటల్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. సేవా దృక్పథంతో ప్రజలకు ఉచిత వైద్య సదుపాయాలను అందించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గున్నల అశోక్ రెడ్డి, పీసర్ల సత్తి రెడ్డి,బద్దం అంజి రెడ్డి, బుచ్చి రెడ్డి, స్కూల్ యాజమాన్యం, శిబిరం నిర్వాహకులు భరత్ రెడ్డి, అతిక్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

### మామ ఫిర్యాదుతో కేసు నమోదు : ఎస్ఐ విఠల్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 17): అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... సిరిగిరిపేట గ్రామానికి చెందిన వడ్డే పరమేష్ (30) తల్లిదండ్రులు లేకపోవడంతో వదిన అన్న దగ్గరనే జీవనం కొనసాగిస్తున్నారు. అయితే ఆదివారం ఉదయం మృతుడు పరమేష్ మృతి చెందిన విషయం తెలవడంతో గ్రామానికి వెళ్లి శవాన్ని పరిశీలించి పోస్టుమార్టం అనంతరం గ్రామస్తులకు అప్పచెప్పారు. ఈ మృతిపై అనుమానం ఉన్నట్లు వదినమ్మ, అన్నయ్యలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



కీసర,మేజర్ న్యూస్:చిర్యాల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వద్ద గుర్తు తెలియని మృతదేహం గుర్తించినట్లు కీసర సిఐ వెంకటయ్య మీడియాకి తెలియజేశారు. సుమారు 30-40 వయస్సు కల్గిన మగ మనిషి ఎత్తు 5.7గా ఉన్నట్లు గుర్తించారు. మృతుడు బట్టతల ఉండి విగ్ ధరించి ఉన్నాడని అతడి నడుముకి మొలత్రాడు వంటిపై కేవలం 90ఎంఎం బ్రవున్ రంగు భిస్స కంపెనీ అండర్ వేర్ ధరించి ఉన్నాడని తెలియజేశారు. గుర్తు పట్టినవారు తప్పక ఈ నంబర్లకు 1) 8712662107 2) 8712662107 3) 8712662114 సంప్రదిచగలరని సిఐ సూచిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి, 17) : గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన షామిర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్ద చెరువు కట్ట మైసమ్మ బ్రిడ్జి దాటిన తర్వాత సోని దాబా ఎదురుగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టగా ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని,ఆదివారం ఉదయం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల ప్రాంతంలో ఓ వ్యక్తి ని గుర్తుతెలియని వాహనం కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.ఆ వ్యక్తి వయసు సుమారు 40 సం.లు ఉంటాయని, పోలీసులు పోస్ట్ మార్టం నిమిత్తం పరీక్షకు గాంధీ ఆసుపత్రి సికింద్రాబాద్ తరలించారని పేర్కొన్నారు. అట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తుపడితే... ఈ క్రింద సూచించిన ఫోన్. 9490617142, 9490617231, 8712663264 నంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు.

## విద్యార్థులకు ఏకాగ్రత ఎంతో అవసరం

### ● 10వ, తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ ● పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుతుంగతుర్తి రవి



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 17): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఏకాగ్రత ఎంతో అవసరమని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. సరైన ప్రణాళికలు రూపొందించుకొని, విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని, పరీక్షల సమయంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ప్రభుత్వం నిర్ణయించిన సమయానికంటే ముందే పరీక్షా హాళ్లకు చేరుకునే విధంగా పక్క ప్రణాళిక చేసుకోవాలని అన్నారు.ఒత్తిడికి లోనవ్వకుండా పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని విద్యార్థులకు సూచిస్తూ పరీక్షలు రాసే ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను కలిసిన పానుగంటి మహేష్



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 17) : రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాగరి ప్రీతమ్ ను మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పానుగంటి మహేష్ కుమార్ ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పానుగంటి మహేష్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం దళితుల అభ్యున్నతికై కృషి చేస్తున్న నాగరి ప్రీతమ్ కు ఎస్సీ సెల్ చైర్మన్ పదవి రావడం యావత్ దళిత సామాజిక వర్గానికి సంతోషకరమైన విషయం అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత వర్గాలను ప్రగతి పదంలో నడిపిస్తూ ఉపాధి అవకాశాలను కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సీ కమిషన్ ఛైర్మెన్‌ను కలిసిన వారిలో మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, జిల్లా మహిళా కన్వీనర్ గండి సునీత, నాయకులు శ్రీనివాస్, మల్లేష్, వెంకటేష్, నర్సింగ్ రావు, నాగేందర్, రామలింగం, బాబు తదితరులు ఉన్నారు.

## చిన్నారి హాస్పిటల్‌ను ప్రారంభించిన స్పికర్ గడ్డం ప్రసాద్ కుమార్



చిన్నారి హాస్పిటల్ ను ప్రారంభిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

పరిగి మేజర్ న్యూస్ (మార్చి 17): పరిగి పట్టణంలో చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ చంద్రకాంత్ అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చిన్నారి హాస్పిటల్ ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా స్థానిక ఎమ్మెల్యే టి. రాంమోహన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వైద్య రంగంలో సేవ చేయడం అదృష్టమని, వైద్యం అందిస్తూ అందరికి అందుబాటులో ఉంటూ సేవా చేయాలని స్పీకర్ సూచించారు.



స్పీకర్ ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డితో డాక్టర్ చంద్రకాంత్

## పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### ● ఎంఈఓ చంద్రప్ప

కోటపల్లి మేజర్ న్యూస్ (మార్చి 17): సోమవారం నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేసినట్లు మండల విద్యాధికారి చంద్రప్ప తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, కోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో కోట్పల్లి 64, రాంపూర్ 6, మోత్కుపల్లి 24, ఎన్నారం 11, కోటపల్లి కేజీబీవీ 49, మొత్తం175 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నార ని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఫర్నిచర్, శానిటేషన్, విద్యుత్, మంచినీటి సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆయన సూచించారు.

## మర్యాద పూర్వకంగా మాజీ మంత్రి మల్లారెడ్డిని కలిసిన అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి, 17): మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్ అన్నారు. శనివారం శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి చామకూర మల్లారెడ్డిని మర్యాదపూర్వ కలవడం జరిగింది అన్నారు. వారు మాట్లాడుతూ...ప్రజా పాలనలో ఎనలేని సేవలు మూడు దపాలుగా అందిస్తున్న మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. కలసిన ప్రభాకర్ రెడ్డి, మల్లేష్, రాజు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

### ● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలి విజయ్ కుమార్



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 17): ఈనెల 19, 20, 21 తేదీలలో పరిగి పట్టణం బాలాజీ నగర్‌లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఈ వేడుకలకు ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరవుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కుటుంబ సపరివార సమేతంగా మూడు రోజులపాటు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌కు సన్మానం



పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డిని సన్మానించిన మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 17): తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డిని మైనారిటీ నాయకులు సన్మానించారు. ఆదివారం కొడంగల్‌లో మైనారిటీ నాయకులు ఆసిఫ్‌ఖాన్, ఎస్.ఎం.గౌసన్, తాహేర్‌పాష, రహమత్‌ఖాన్ తదితరులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయంగా సుదీర్ఘ అనుభవం కలిగిన గురునాథ్‌రెడ్డికి సముచిత స్థానం కల్పించడం సంతోషదాయకం అన్నారు.

## మృతిచెందిన ఏఆర్ కానిస్టేబుల్ కృష్ణ కుమార్ పార్థివదేహానికి నివాళ్లు అర్పించిన ఎస్పి ఎన్.కోటిరెడ్డి



పార్థివదేహానికి నివాళ్లు అర్పిస్తున్న ఎస్పి ఎన్.కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (మార్చి 17): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కృష్ణ కుమార్ పార్థివా దేహానికి జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి నివాళ్లు అర్పించారు. ఆదివారం గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఉన్న పార్థివదేహానికి నివాళ్లు అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున ఎప్పటికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## కొత్తపేట బయలుదేరిన ఎన్ ఎస్ ఎస్ 1వ యూనిట్ వాలంటీర్స్




**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ లో ని యూనివర్సిటీ పీజీ కాలేజీ ఎన్ ఎస్ ఎస్ 1వ యూనిట్ వాలంటీర్స్ కొత్తపేట గ్రామానికి బయలుదేరారని ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినెటర్ డా ప్రవీన ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 17 నుంచి 23 వ తేదీ వరకు కొత్తపేట గ్రామం, హన్వాడ మండలం లో ఏడురోజుల ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రోగ్రాం అధికారి డా రవికుమార్ తెలిపారు.కార్యక్రమం లో జ్ఞానేశ్వర్, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## 19న ఎం వి ఎస్ లో ఉద్యోగమేళా

**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** ఈ నెల 19 న కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా కె. పద్మావతి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయ బయో ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు ఫీల్డ్ ఆఫీసర్ ఉద్యోగాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. ఏదైనా ఇంటర్ లేక డిగ్రీ చదువుతున్న విద్యార్థులు పార్ట్ టైం , ఫుల్ టైం ఉద్యోగం చేసుకోవచ్చని తెలిపారు. ఉద్యోగమేళా ద్వారా సెలెక్ట్ అయిన వారికి నెలకి పదివేల రూపాయల జీతంతో పాటు ట్రావలింగ్ అలవెన్సులు, అకామిడేషన్ కూడా కల్పిస్తారు. ఎంపిక అయిన అభ్యర్థులు తమ సొంత మండలం లేక జిల్లాలో ఉద్యోగము చేసుకోవచ్చని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. పద్మావతి మాట్లాడుతూ, ఈ అవకాశాన్ని ఎంవిఎస్ కాలేజీ విద్యార్థులే కాకుండా మహబూబ్నగర్ పట్టణ యువత కూడా వినియోగించుకోవచ్చని తెలిపారు. ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా. జి. రంగ సూర్య నారాయణ మాట్లాడుతూ, అభ్యర్థులు ఈ నెల 19వ తేదీన ఉదయం 10 గంటలకి కళాశాలలోని సెమినార్ హాల్ వద్దకు చేరుకోవాలని అలాగే ప్రతి అభ్యర్థి తమ బయోడేటాతో పాటు సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని తెలిపారు.

## బిజెపి పార్టీలో చేరిన సూరారం జోషి రామ్ మూర్తి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో మండలంలో ఉన్న సూరారం గ్రామపంచాయతీకి చెందిన జోషి రామ్ మూర్తి, రాఘవేందర్, రాజేష్ బిజెపి పార్టీలో చేరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరడం జరిగింది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మండల బిజెపి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు, చెన్నారెడ్డి, గోవింద్ నాయక్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## తీగలపల్లి లో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా కార్యక్రమాలు




**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కు చెందిన జాతీయ సేవా పథకం వాలంటీర్లు శనివారం రోజు నీటి యొక్క ఆవశ్యకత, నీటి సంరక్షణ పద్ధతులు, చెరువుల సంరక్షణ, ఇంకుడు గుంతల యొక్క ప్రాముఖ్యత, నీటి దుర్వినియోగం వల్ల రాబోయే తరాలు ఎదుర్కొనే సమస్యలు మొదలైన అంశాలపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు ఐ శ్రీవాణి ఈ శ్రీనివాసులు జి స్వాతి హేమ నేల పంచాయతి సెక్రటరీ నర్మద వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే







**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ అందిస్తున్న ఉచిత కంటి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కంటి పరీక్ష కేంద్రాన్ని ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిడ్జిల్ మండలంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని ప్రారంభించడం శుభప్రదమని తెలిపారు ఈ హాస్పిటల్ ద్వారా మిడ్జిల్ మండల పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి ఎంపీటీసీలు మహమ్మద్ గౌస్ రాజారెడ్డి నరసింహులు డాక్టర్లు నిరంజన్ కుమార్ వంశీ మురళీకృష్ణ శరత్ చంద్ర కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గోదా కృష్ణ నాయకులు సాయిలు. నరేందర్ రెడ్డి. మల్లికార్జున్ రెడ్డి. అశోక్ శంకర్ జహంగీర్.శ్రీను. ఆయా గ్రామాల నుండి విచ్చేసిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్ల మండలంలో చలివేంద్రం ప్రారంభం



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండలంలోనీ బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ప్రారంభించిన ప్రముఖ సామాజికవేత్త షేక్ అబ్దుల్ జాంగిర్. ఈ సందర్భంగా వేసవిలో ప్రజలు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు జాంగిర్ అన్నారు. ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవికాలం పూర్తయ్యే వరకు చలివేంద్రంతో ప్రతిరోజు స్వచ్ఛమైన తాగునీటిని అందించుతునట్లు తెలిపారు. ఈ చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసి కిష్టన్న, పిఎసిఎస్ డైరెక్టర్ కృష్ణ గోపాల్, నాయకులు తుమ్మల శేఖర్ రెడ్డి, గాండ్ల శ్రీకాంత్, సాంబశివుడు, కూర్వ రవి, గోళ్ళ నర్సింహులు, నీలి ఆంజనేయులు, బుడ్డారెడ్డి, హస్సన్, వెంకటన్న, కుమ్మరి రాజు, మంగళి రాములు, గొల్ల శంతన్న, శివకుమార్, జాని, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా శివసేన రెడ్డి

- రాష్ట్ర చైర్మన్ గా పదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేసిన..
- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టారం శివకుమార్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని 37 కార్పొరేషన్లకు కాంగ్రెస్ ప్రభుత్వం చైర్మన్లను నియమించిందని ఇందులో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న శివసేనారెడ్డికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ పదవి దక్కడం పట్ల యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టారం శివకుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి గతేడాది నవంబర్ 30న పోలింగ్ జరగగా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేసిన నేతలకు కార్పొరేషన్ చైర్ పర్సన్ పదవులు పార్టీ ఇచ్చిందని ఆయన తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మరింత ఉత్సాహంగా పని చేసేందుకు ఈ పదవుల భర్తీ దోహదపడుతుందని పార్టీ భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీలో మంచి నాయకునిగా పేరు తెచ్చుకున్న శివసేనారెడ్డిని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా నియమించడం పట్ల ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కిష్టారం శివకుమార్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు..... మార్కెట్ కార్యదర్శి భగవంతు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వ్యవసాయ మార్కెట్ యార్డు లో కమిషన్ ఏజెంట్లు, ట్రేడర్స్, రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవని మార్కెట్ కార్యదర్శి భగవంతు హెచ్చరించారు. ఆదివారం మార్కెట్ యార్డు లో వేరుశనగ ధాన్యం ను పరిశీలించారు, ఈ సందర్భంగా భగవంతు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని క్రయవిక్రయాలు జరిపేటప్పుడు కాంట వద్దనే ఉండాలని, తూకాలలో ఎలాంటి పొరపాటు జరగకుండా చూసుకోవాలన్నారు, గత మూడు రోజుల క్రితం వేరుశనగ ధాన్యం విక్రయం లో మోసపోయిన వంగూరు మండలానికి చెందిన రైతు అంజయ్య కు న్యాయం చేస్తామని, శ్రీ వెంకటేశ్వర కమిషన్ ఏజెంట్ పై మార్కెట్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు, కమిషన్ ఏజెంట్లు రైతులకు సాదా పట్టీలు ఇవ్వకూడదని తక్ పట్టిలు ఇవ్వాలని నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు, మార్కెట్ యార్డులో రైతుల ధాన్యానికి ట్రేడర్స్ ధర నిర్ణయించాక రైతులు కాంట వద్దనే ఉండాలని మైక్ లో అనౌన్స్మెంట్ చేస్తున్నట్లు భగవంతు వెల్లడించారు, కమిషన్ ఏజెంట్లు రైతులను మోసం చేసినట్లు తెలిస్తే సహించేది లేదని, లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు, ఆయన వెంట మార్కెట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు 10 పరీక్షలకు సర్వం సిద్ధం

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్**
**481 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు**

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** నేటి నుంచి జరగబోయే పది పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలో చిన్న చింతకుంట, వడ్డేమాన్ జడ్పి ఉన్నత పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు.వడ్డేమాన్ పరీక్ష కేంద్రంలో లాల్ కోట ,వడ్డేమాన్, బండర్ పల్లి, అప్పంపల్లి, ముచ్చింతల జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 200 మంది విద్యార్థులు, చిన్న చింతకుంట పరీక్ష కేంద్రంలో చిన్నచింతకుంట, ఉంద్యాల, జడ్పీ ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీ, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, గౌతం మోడల్ స్కూల్, విక్టరీ స్కూల్ కు చెందిన 281 మంది విద్యార్థుల కలిపి మొత్తంగా రెండు పరీక్ష కేంద్రాల్లో 481 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు.వడ్డేమాన్ పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపర్ డెంట్ ఫయాజుద్దీన్, సిసి కుంట పరీక్ష కేంద్రానికి గంగయ్య లు పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు.నేటి నుంచి 30 వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు.పరీక్షా సమయం ఉదయం 9:30 నుంచి 12:30 వరకు ఉంటుందన్నారు.పరీక్షా కేంద్రాల పరిధిలోని వంద మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తహసిల్దార్ సి.కృష్ణయ్య తెలిపారు.ఆయా పరీక్ష కేంద్రాల పరిధిలోని జిరాక్స్ సెంటర్లు పరీక్ష సమయం 9:30 నుంచి12:30 వరకు మూసి ఉంచాలన్నారు.అలా కాకుండా ఎవరైనా జిరాక్స్ సెంటర్లు తెరిచినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ హెచ్చరించారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456